
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 23 అక్టోబర్ 2024



## సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు



కారేపల్లి, అక్టోబర్ 25, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలోని 5వ వార్డులో గల సిసి రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకి పూర్తిగా దెబ్బతినడం జరిగింది. అందువల్ల ఈ రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదాచారులకు ప్రమాదకరంగా మారింది, అట్టి సీసీ రోడ్ పరిస్థితి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వివరించగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచన మేరకు కారేపల్లికి చెందిన మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకుబ్ అలీ మంగళవారం తన స్వంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించారు. దీంతో స్థానికులు, పాదచారులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి స్థానికులు బందేలి, భాన అమ్మని, బోళ్ళ మన్సూర్, సహకరించారు.

# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

**పాఠశాల హెడ్ మాస్టర్ పై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలి**

**ఆసుపత్రి నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలి**

**ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల లబ్ధి పొందేలా అధికారులు పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, - మిగతా3లో



## ఈ నెల 25న రాష్ట్ర గవర్నర్

# పర్యటనకు సిద్ధమవ్వాలి



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఈ నెల 25న జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటిస్తారని, పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర స్థాయిలో భారత రాష్ట్రపతి ప్రతినిధి అని, ప్రోటోకాల్ పరంగా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ నెల 25న మధ్యాహ్నం ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్ చేరుకొని, మధ్యాహ్నం 2.00 గంటలకు కలెక్టరేట్ చేరుకుంటారని, గంటపాటు జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ అవుతారని, మ. 3.00 గంటల నుండి ప్రసిద్ధ కవులు, కళాకారులు, రాష్ట్ర, కేంద్ర అవార్డు గ్రహీతలతో ఇంటరాక్ట్ అవుతారని, సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతారని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించి ఇక చక్కటి పిపిటి రూపకల్పన చేయాలని, ఇందుకు సంబంధించి బుధవారం మధ్యాహ్నం లోగా తమ తమ శాఖలకు సంబంధించి స్లైడ్స్ పంపాలన్నారు. అధికారులు తమ శాఖల కార్యకలాపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శాఖలకు సంబంధించి స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు, కాన్వాయ్ లో అంబులెన్స్ ప్రోటోకాల్ తో ఉండాలని, జిల్లా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్ లో రక్తధాన శిబిరం.

సత్తుపల్లి అక్టోబర్22 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ అధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే-2024 దినోత్సవాలలో భాగంగా బెటాలియన్ లొ మంగళవారం రక్తధాన శిబిరం ను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగ బెటాలియన్ సిబ్బంది,మరియు అధికారులు ఈకార్యక్రమలలో పాల్గొని రక్తధానం చేసినారు. దీనికి ముఖ్య అతిధిగా బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. చటర్జీ హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నీ దానాలలోకన్న రక్తధానం చాలా గొప్పదని, రక్తధానం చేయటంవలన ఎందరివో ప్రాణాలు కాపాడినట్లని పేర్కొన్నారు. రక్తధానం చేయటం వలన ఆరోగ్యం బాగుంటుందని,మరియు సమాజంలోని ఎందరో పేదవారికి సహాయం చేసినవారవుతారని వివరించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ బెటాలియన్ కమాండెంట్ యస్.డి.రంగారెడ్డి మరియు సత్తుపల్లి పి హెచ్ సి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్య అధికారి



డా.పి.రాజేష్ మరియు సిబ్బంది బెటాలియన్ ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత తల్లిదండ్రులకు మత్తు పదార్థాలతో కలిగే దుష్ప్రయోజనాలపై సత్తుపల్లి పోలీస్టేషన్ లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....గత నెలలో గంజాయి సప్లై చేస్తూ.. పట్టుబడిన కేసులో నిందుతులను విచారించగా సత్తుపల్లి ప్రాంతాలలో కొంతమందికి గంజాయి సప్లై చేసినట్లు తెలిసిందని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయి సేవించిన వారందరిని గుర్తించి వారితో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ , అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా డ్రగ్స్ మహమ్మారి అత్యంత భయంకరమైన వ్యసనమని, మత్తు పదార్థాలు, గంజాయి లాంటివి శరీరానికి హానిచేయడంతో పాటు జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తాయని చెప్పారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరమయ్యాయని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటివి సేవించడం వల్ల మత్తులో విచక్షణ కోల్పోతారని.. ఆ సమయంలో ఎటువంటి అనార్థాలకు పాల్పడుతారో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఆ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కార్యక్రమం మంచి మార్గమని అన్నారు. మాదక ద్రవ్యాల అలవాటు





మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది తెలియజేశారు. గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.ఆనంతరం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణా నియంత్రించాలని, దొంగతనాలు కట్టడికి రాష్ట్ర సరిహద్దు వద్ద వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు, సిఐ కిరణ్ పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ట్రైని అధికారులు.

కారేపల్లి,అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న స్థితిగతులపై ట్రైనీ ఐఏఎస్ అధికారులు సింగరేణి మండల పరిధిలోని అలియా తండలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఐకెపి మహిళా సంఘాలతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో మహిళా సంఘాలకు మంజూరు చేయబడిన లోన్లు, వాటి రికవరీ వివరాలను,ఆలోన్ల ద్వారా మహిళా సంఘాలు ఉపయోగించుకున్న విధివిధానాలను సంబంధిత సీసీల ఆధ్వర్యంలో అడిగి తెలుసుకుని, రికార్డులు పరిశీలించారు.మహిళా సంఘాలకు రుణాలు ఏ విధంగా



ఉపయోగపడుతున్నాయో సమగ్ర వివరాలను ఈ పరిశీలన ద్వారా అధ్యాయనం చేశారు.దీంతోపాటు అంగన్వాడి,ప్రాథమిక పాఠశాలను సైతం సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,జె.సురేందర్, ఎంపీడీవో, ఎమ్ .రవీంద్ర ప్రసాద్,ఏపీవో,ఐకెపి సీసీలు, మహిళా మండలి సభ్యులు,వివోలు,పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, సుధీర్,తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపో పరిధిలో కమర్షియల్ షాపులకు టెండర్ల ఆహ్వానం



సత్తుపల్లి అక్టోబర్22 ప్రజా జ్యోతి. : సత్తుపల్లి డిపో పరిధిలోని సత్తుపల్లి, వి.య్యం బంజర, అశ్వరావుపేట బస్టాండ్లలో ఉన్న కమర్షియల్ షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి బస్టాండ్ లో ఉన్న 13 షాపులకు (A క్లాస్) ఆన్లైన్ ద్వారా టెండర్లను ఆహ్వానించినట్లు, అదేవిధంగా అశ్వరావుపేటలో4 షాపులకు,(B క్లాస్ ) వి ఎం బంజర లో 4 షాపులకు (B బి క్లాస్) మ్యానువల్ అప్లికేషన్ లను ఆఫీస్ పనివేళల్లో ఆఫీస్ సూపర్డెంట్ కి అందజేయాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు నేటి నుండి నవంబర్ 6 తేదీ వరకు అధికారిక వెబ్సైట్ Tgsrtc.telangana.gov.in లొ టెండర్ వేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9963507506,9866619189 లను సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా.



వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్.

కారేపల్లి,అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి): గతంలో ఆలయ అభివృద్ధికి కృషి చేశాను,పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నా సహకారం ఎప్పటికీ ఉంటుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తురక నారాయణ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని కలిశారు. పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికిసహకారం కావాలని, ప్రభుత్వపరంగా పెద్దమ్మ తల్లి ఆలయానికి రావలసిన దీప దీప నైవేద్యం కింద నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు.ఆలయ అభివృద్ధికి కృషిచేసి,నిధులు మంజూరయ్యే విధంగా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు,అడ్డగోడ ఐలయ్య,యాకయ్య, సీతారాములు,సత్రు నాగేశ్వరరావు,మల్లయ్య, యాకూబ్ అలీ,తురక నారాయణ,శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెమడుగు డబల్ బెడ్ రూమ్ ఏకగ్రీవంగా ఎన్నికైన బోడ వీరన్న



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 60వ. డివిజన్ నందు మల్లెమదుగు రెండు పడక గదుల గృహ సముదాయము నందు.ప్రెసిడెంట్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో డబుల్ బెడ్రూం నివాసితులందరు ఏకగ్రీవంగా బోడ వీరన్న ని తమ కాలనీ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ పార్టీ ఖమ్మం జిల్లా సెక్రటరీ కా,, పోటు ప్రసాద్ , సీపీఐ పార్టీ ఖమ్మం టౌన్ సెక్రటరీ జానిమియ , సీపీఐ పార్టీ 60. వ డివిజన్ సెక్రటరీ పీట్ల కృష్ణమూర్తి ,60 వ. డివిజన్ సహాయ సెక్రటరీ తేజావత్ కృష్ణ , సీపీఐ పార్టీ 59వ. డివిజన్ సహాయ సెక్రటరీ గుగులోత్ శ్రీనివాస్ తదితరులు బోడ వీరన్న కి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూం కాలనీ లో 10 మందిని కార్యవర్గ సభ్యులు గా, 36మందిని కౌన్సిల్ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది.

# ఎస్సీ స్మశాన వాటికకు రహదారి నిర్మిస్తాం.



ఎమ్మెల్యే రామదాసు నాయక్.

కారేపల్లి,అక్టోబర్ 22,ప్రజాజ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని ఎస్సీ కాలని స్మశాన వాటికకు శాశ్వత రహదారి నిర్మాణానికై మేదరి టోనీ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం కొలతలను చేపట్టారు.మండల కేంద్రంలోని ఎస్సీ స్మశాన వాటికకు వెళ్ళు దారి ఇబ్బందికరంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.సమస్యను ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ వైరా శాసనసభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కలిసి స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని కోరగాత్వరలో నిర్మిదామని ఎమ్మెల్యే హామీఇ చ్చారు.ఆయన ఆదేశానుసారం స్థానిక నాయకులతో కలిసి రహదారి కొలతలను అంచనా వేసారు.ఈ కార్యక్రమంలో ఎండి హనీఫ్,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సందర్శించిన మున్సిపల్ కమిషనర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మంగళవారం ఉదయం కమిషనర్ కంపోస్ట్ ఎరువు తయారు చేస్తున్నటువంటి షెడ్ లని పరిశీలించడం జరిగినది మార్కెట్ లో పాడైపోయినటువంటి కూరగాయలను స్వీకరించి ప్రతి డివిజన్ నుంచి సేకరిస్తున్నటువంటి తడి చెత్తనీ వాటిని కంపోస్ట్ ఎరువుగా తయారు చేసి అట్టి ఎరువుని నగరపాలక సంస్థ పరిధిలోని మొక్కలకి ఉపయోగించుకునేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగినది.

# ప్రజలు సురక్షిత, ఆనంద దీపావళి జరుపుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలి





## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

## దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 31న జరుపుకునే దీపావళీ పండుగకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, రెవిన్యూ, పంచాయతీ తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. షాపుల ఏర్పాటు అనుమతుల మంజూరు లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మునిసిపల్, గ్రామ పంచాయతీ అనుమతులు ఉండాలన్నారు. షాపులు ప్రేలుడు రహిత సామాగ్రితో తయారయి ఉండాలన్నారు. షాపు షాపుకు కనీసం 3 మీటర్ల దూరం పాటించాల న్నారు. ఎదురెదురుగా షాపుల ఏర్పాటు వుండరాదన్నారు. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించి ఉండకుండా చూడాలన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. మైదానంలో పారిశుద్ధ్య చర్యలు చేప ట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఇసుక, వాటర్ ట్యా%శీ%కర్లు, ఫైర్ ఇంజన్ల ను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ పనుల్లో లూజ్ వైర్లు, అతుకుల వైర్లు లేకుండా చూడాలని, అన్ని ముంద ˇస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం లతో వైద్య శిబిరం ఏర్పాటుచేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని, దీపావళి పండుగ రోజు, స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాల న్నారు. ప్రజలు ప్రమాదాలు, ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెం. 1077 కు కాల్ చేస్తే, అధికారులు స్పందించి, వెంటనే చర్యలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఎస్బి ఏసీపీ సాంబరాజు, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఎస్ఆర్%ఁ% బిజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జకీరుల్లా, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వి. సుబ్బారావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీఉల్లా, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు సంపత్ కుమార్, వేణు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కలెక్షన్ మీద ఆర్ఓ అండ్ ఆర్ఐ బిల్ కలెక్టర్ లతో రివ్యూ మీటింగ్



## మున్సిపల్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆర్ ఓ అండ్ ఆర్ ఐ బిల్ కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటివరకి తమ రెవెన్యూ డివిజన్లో ఎంత వసూలు చేయాల్సి ఉంది ఇప్పటివరకు ఎంత వసూలు చేశారు అనేది ప్రతి బిల్ కలెక్టర్ ని ఆర్ ఐ నీ అడిగి తెలుసుకోవడం జరిగింది, రెవెన్యూ డివిజన్లో తక్కువగా వసూలు చేసినటువంటి బిల్ కలెక్టర్లను మీరు మీ పని సక్రమంగా చేస్తే పన్ను వసూలు అవుతుందని అందువల్ల, ప్రతిబిలు కలెక్టర్ ప్రతిరోజు డివిజన్లో కీ వెల్లి పన్ను వసూలు చేయాలని ప్రతి రెవెన్యూ డివిజన్లో కమర్షియల్ కాంప్లెక్స్ ఎన్ని ఉన్నావి ? హాస్పిటల్స్ ఎన్ని ఉన్నావి సినిమా హాల్స్,గోడౌన్స్ ఎన్ని ఉన్నాయనేది రెవెన్యూ డివిజన్ వారీగా తమకు ఇవ్వాలని అంతే వీటన్నిటికీ తప్పనిసరిగా పన్ను కట్టేలా చూడాలని లేనియెడల వారికి రెడ్ నోటీసు ఇవ్వాలని అన్నారు , ఇప్పటివరకు బిల్ కలెక్టర్లు ఎవరు ఎన్ని రెడ్ నోటీసులు ఇచ్చారనేది కూడా పరిశీలించడం జరిగినది రెడ్ నోటీసులు ఇచ్చాక కూడా పన్ను కట్టకుండా ఉంటే వారికి మరల నోటీసు ఇవ్వాలని నోటీస్ ఇచ్చాక కూడా పన్ను కట్టకపోతే అట్టి కమర్షియల్ భవనం నీ సీల్ చేయాలని అన్నారు , వచ్చేవారం చివరికల్లా మళ్లీ మీటింగ్ తీసుకుంటానని ఆ మీటింగ్ లోపు ఎక్కువగా టాక్స్ ఉన్న కమర్షియల్ బిల్డింగులు నోటీసు జారీ చేసి వారి కట్టని యెడల బిల్లింగ్ సీజ్ చేయాలని ప్రతిబిల్ కలెక్టర్ కి రెండు లేక మూడు బిల్లింగ్ సీజ్ చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి బిల్ కలెక్టర్ రెవెన్యూ డివిజన్లో ఎన్ని కూలిపోయిన భవనాలు (డిలోపరేటర్ బిల్డింగ్స్) ( భవనం లేకపోయినా ) పన్ను వస్తున్ననేది బిల్ కలెక్టర్ లు అందరు సర్వే చేసి అందజేయాలని అన్నారు.ఇంటి పనితో పాటు పంపు పన్ను కూడా తప్పనిసరిగా వసూలు చేయాలని బిల్ కలెక్టర్ నీ ఆదేశించడం జరిగినది పంపు పన్ను కూడా చాలా బకాయి ఉన్నందున పంపు పన్ను వసూళ్ల మీద కూడా దృష్టి సాదించాలని అన్నారు.ప్రతి షాపింగ్ మాల్స్ సినిమా థియేటర్స్,హాస్పిటల్స్, వ్యాపార దుకాణాలన్నిటికి ట్రే లైసెన్స్ తీసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు ట్రై లైసెన్స్ ఎలా అప్లై చేసుకోవాలి అనేది దుకాణ యజమానులకు అర్థమయ్యేలా చెప్పాలని అన్నారు ,ట్రైన్ లైసెన్స్ వారే స్వతహాగా అప్లై చేసుకోవచ్చని విషయాన్ని ప్రజల్లోకి తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆర్వో ని ఆదేశించారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు.

## సీపీఐ(ఎం)నాయకుడు కొండబోయిన.



కారేపల్లి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి: ప్రజాఉద్యమాల తోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను అడ్డుకోవచ్చని ప్రజావ్యతిరే విధానాలపై ప్రజాఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో దాసరి మల్లయ్య అధ్యక్షతన సిపిఎం పార్టీముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని మరచి మతతత్వ పోకడలతో ప్రజల మధ్య ఉద్రిక్తలు పెంచుతుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యుడు సతమతమవుతూ మోడీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. దాని నుండి దారిమళ్లించటానికి బీజేపీ మతరాజకీయాలను రాజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో జాప్యంతో లబ్ధిదారులలో అసహనం పెరుగుతుందన్నారు. ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. సీపీఐ(ఎం) మూడెండ్లకు ఒక సారి ప్రజాస్వామ్యయుతంగా గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు కమిటీలు ఎన్నుకుంటుందన్నారు. ఇప్పటికే గ్రామశాఖ అయ్యాయని, మండల మహాసభలు నిర్వహణకు సన్నహాకాలు చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 9,10 తేదిలలో మహాసభలను అమరజీవి దమ్మాలపాటి వెంకటయ్య నగర్‌లో అమరులు భూక్యా జగ్యా, రేపాకుల లాలయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు సంబంధించి ఈనెల 25న సన్నహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేధా వలు, ప్రజాసంఘాల నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్న ట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, నాయకులు తేజావత్ చందర్, సైదులు, బన్సీ,. బాలు. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు కమిషన్ సభ్యునిగా రాంరెడ్డి నియామకం హర్షనీయం





కల్లూరు అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి ని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యునిగా నియమించడం పట్ల కల్లూరు కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఎన్ని వడిదొడుకులు ఎదురైన కాంగ్రెస్ ని వీడకుండా కార్యకర్తలను,కాపాడుతూ ముందుకు సాగుతున్న పోరాటయోధుడు రైతు కుటుంబ నేపథ్యమున్న రాంరెడ్డి అనుభవాలు ఆ పదవికి వన్నెతెస్తాయని శీలం బ్రహ్మారెడ్డి అన్నారు.ఈ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మిరప పంటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి.పి. అపర్ణ







పాలేరు అక్టోబర్ 22 పంచాయతీ : కూసుమంచి మండలం లోని రావి చెట్టు తండా లో మిరప పంట లో వేరు కుళ్ళు మరియు కొమ్మ కుళ్ళు తెగులు సోకిన మిరప పంటలను సందర్శించి తగు నివారణ చర్యలు తెలియచేయడం జరిగింది. వేరుకుళ్ళు నివారణ చర్యలు గా సీ.ఓ.సీ లేదా ఏదైనా కాపర్ సంబంధిత శిలింద్రానషిణి లేదా ట్రైకో దర్మా విరిడే 3 కెజీ సూడోమోనస్ 3 కెజి బెల్లం 5 కెజి లు 200 లీటర్ నీటిలో కలుపుకొని 3-4 రోజులు తర్వాత మొక్కల పాదులలో డ్రెంచింగ్ చేసుకోమని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భన లో పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి. అపర్ణ కూసుమంచి మండల వ్యవసాయ అధికారి . వాణి రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు.




కారేపల్లి ,అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడు కొమరం భీమ్ అని కల్తీ రాంప్రసాద్ అన్నారు. కొమరం భీమ్ 123వ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన కా కారేపల్లిలో కొమరం భీమ్ విగ్రహానికి మండల తుడుం దెబ్బ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగనాయకులు మాట్లాడుతూ అమరుడైన ఆదివాసీ యోధుడు జల్, జంగిల్ , జమీన్, మావ నాటే - మావ రాజ్ మా గూడెం లో మా రాజ్యం నినాదంతో గెరిల్లా పోరాటం చేసి నేడు దేశం గర్వించ దగ్గ పోరాట యోధుడు గా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గా కీర్తించబడుతున్న ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం%శీ% భీందాదా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు,ఆదివాసి హక్కుల పోరా సమితిజిల్లా అధ్యక్షుడు పూసం శివరాం,జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్,ఈసాల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, మండల ఉపాధ్యక్షులు జబ్బా రామచంద్రయ్య, కోలా ప్రవీణ్, సుంచు వెంకటేశ్వర్లు, గలిగే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

జై భీం ..జై ఆదివాసీ ....జై జై ఆదివాసీ

# పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి





పాలేరు అక్టోబర్ 22 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డతండా, కొత్తూరు నరసింహులగూడెం గ్రామాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా, వర్షాలు కురవడం మరియు పగటిపూట ఉబ్బ వాతావరణం ఉండడంతో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకు ల పైన పసుపు రంగు మచ్చలు ఏర్ప డి, అంచుల వెంబడి అలల మాదిరి గా ఎండిపోవడం జరుగుతుందనీ,ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంట నే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయా లనీ సూచించారు.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలింధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ,పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ ఏ.ఈ.ఓ మానస రైతులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు.



కారేపల్లి, అక్టోబర్ 25, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలోని 5వ వార్డులో గల సిసి రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకి పూర్తిగా దెబ్బతినడం జరిగింది. అందువల్ల ఈ రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదాచారులకు ప్రమాదకరంగా మారింది, అట్టి సీసీ రోడ్ పరిస్థితి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వివరించగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచన మేరకు కారేపల్లికి చెందిన మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకుబ్ అలీ మంగళవారం తన స్వంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. దీంతో స్థానికులు, పాదచారులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి స్థానికులు బందేలి, భాన అమ్మని, బోళ్ళ మన్సూర్, సహకరించారు.

# రైతులకు తక్షణమే రైతు భరోసా ఇవ్వాలి.

**రెండు లక్షల రుణమాఫీ చేయాలి.**
**అర్హులైన రైతులకు పంట నష్టం అందజేయాలి.**
**సిపిఎం, తెలంగాణ రైతు సంఘం డిమాండ్.**
**కూసుమంచి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత.**



పాలేరు అక్టోబర్ 22 ప్రజా జ్యోతి : ఎన్నో కష్టాలను ఓర్చి వ్యవసాయం చేస్తున్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి నేడు రైతులను మోసం చేసేలా ప్రకటనలు చేయడం ఈద్దూరమని అన్నారు. ఇప్పటికే రెండు పంటల కాలానికి వ్యవసాయ పెట్టుబడి కోసం రైతు భరోసా ఇవ్వలేదని, నేడు ఇవ్వటం కుదరదు వచ్చే పంటలకు రైతు భరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించటం రైతులను మోసం చేసినట్టే అవుతుందని విమర్శించారు.రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని కోరుతూ సిపిఎం, తెలంగాణ, రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యక్రమంలో తహశీల్దార్ కరుణశ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న ఇంతవరకు రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం భరోసాను ఇవ్వలేదని, వెంటనే రైతులందరికీ రైతు భరోసాను అందజేయాలని రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తానని చెప్పారు. కానీ మండలంలో చాలా మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ కాలేదని గుర్తుచేశారు.రైతులకు రుణమాఫీ కాకుండా వున్న రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు అలానే ఈ ఏడాది సెప్టెంబర్ 1 పాలేరు ఏటి ప్రాంతంలో వచ్చిన వరదలకు రైతులకు తీవ్రమైన పంట నష్టం జరిగిందని, ఈ పంట నష్టం కూడా నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందలేదని అనరులైన వారికి పంట నష్టపరిహారం అందిందని, నిజమైన నష్టం జరిగిన రైతులకు పంట నష్టపరిహారం అందలేదని, కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలని, అర్హులైన ప్రతి రైతుకి పంట నష్టపరం అందజేయాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో రైతుల తరపున కార్యాలయాన్ని ముట్టడించాల్సిన అవసరం వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారంతో పాటు, రైతు భరోసా, రుణమాఫీ వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి, తోటకూర రాజు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్,గన్యనాయక్,బాస్ నాయక్, వీరారెడ్డి,కర్ణబాబు, వెంకన్న, వెంకటేశ్వరరావు, వీరాస్వామి,వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి మరో ఎమ్మెల్యే ?

**మహబూబ్‌నగర్ :** అన్ని నియోజకవర్గాల్లో ఓ లెక్క అక్కడ ఓ లెక్క అన్నట్టు కొనసాగుతుంది అక్కడ పరిస్థితి. ఎక్కడైనా ఎమ్మెల్యేలు క్యాంప్ ఆఫీసులో కనిపిస్తారు కానీ ఆ ఎమ్మెల్యే నియోజకవర్గంలో క్యాంపు ఆఫీసు ఉన్న సంగతే మరిచిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. క్యాంపు ఆఫీసులో కార్యకలాపాలు కలిసి రావన్న సెంటిమెంట్‌లో ఆ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ఏకంగా పాడు పెట్టేస్తున్నారు. దీంతో ఆయన్ని కలవడానికి నియోజకవర్గ ప్రజలు సరిహద్దు దాటి పక్క రాష్ట్రం పోవాల్సి వస్తుందంట. నియోజక వర్గం కంటే నాకు ఇక్కడే కంఫర్ట్ అన్నట్లు వ్యవహరిస్తున్న ఆ గులాబీ పార్టీ ఎమ్మెల్యే ఎవరు?గద్వాల జిల్లాలోని అలంపూర్ ఎస్సీ రిజర్వ్డ్ నియోజక వర్గం నుంచి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు గెలుపొందారు. అప్పటి వరకు కొనసాగిన సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంను కాదని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచించిన వ్యక్తికి గులాబీ బాస్ టికెట్ కేటాయించారు. వెంకట్రామిరెడ్డి అనుచరుడు, ఎలాంటి రాజకీయ అనుభవం లేని ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న విజయుడుకి టికెట్ ఇచ్చారు. వెంకట్రామిరెడ్డి అన్నీ తానై వ్యవహరించి విజయుడిని గెలిపించుకున్నారు.ఇంత వరకు బాగానే ఉంది . గెలిచిన విజయుడు నియోజక వర్గంలోని అలంపూర్ క్యాంప్ ఆఫీస్ వైపు తొంగి కూడా చూడకపోవడంపై నియోజక వర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే నివాసంతో పాటు , ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గత కేసిఆర్ ప్రభుత్వంలో క్యాంపు ఆఫీస్ ల నిర్మాణం జరిగింది . అయితే క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన గులాబీ పార్టీ ఎమ్మెల్యే విజయుడు మాత్రం పక్క రాష్ట్ర మైన , కర్నూలు లోని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కాంపౌండ్ నే తన కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకోవడం చర్చనీయాంశంగా మారింది.దాంతో తమ అవసరాల కోసం ఎమ్మెల్యేను కలవాల్సిన వారంతా రాష్ట్ర సరిహద్దు దాటి కర్నూలు పోవాల్సి వస్తుంది. కర్నూలులోని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే విజయుడి కోసం ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించడంతో అలంపూర్



నియోజక వర్గం పాలన అంతా ఆ గది కేంద్రంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పథకాలు తీసుకోవాలన్నా.., తమ బాధలు చెప్పుకోవాలన్నా, నియోజక వర్గం లోని ఆయా మండలాల నుంచి కర్నూలులోని చల్లా కాంపౌండ్ బాట పట్టాల్సివస్తుందని ప్రజలు వాపోతున్నారు.కర్నూలు పట్టణం నియోజక వర్గానికి సరిహద్దు ప్రాంతం అయినప్పటికీ వివిధ మండలాల నుంచి కర్నూలు వెళ్లడమనేది వ్యయ ప్రయాసలతో కూడిన అంశమే. నియోజక వర్గంలో క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా పాలన ఉంటే అన్నింటికి సౌకర్యవంతంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. అదలా ఉంటే అలంపూర్ చౌరస్తా లో లక్షల వ్యయంతో నిర్మించిన క్యాంప్ ఆఫీస్ నుంచే మాజీ ఎమ్మెల్యే అబ్రహం కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే వారు . క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా సిబ్బంది నియామకం చేపట్టి , వివిధ మండలాల నుంచే వచ్చే వారి నుంచి వినతులు , దరఖాస్తులు స్వీకరించి అక్కడి నుంచే ప్రభుత్వ పథకాల పంపిణీ చేపట్టే వారు.అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంకు టికెట్ దక్కక పోవడంతో చల్లా ఆశీస్సులతో విజయుడు టికెట్ దక్కించుకుని గెలుపొందారు . అబ్రహంకు క్యాంప్ ఆఫీస్ కలిసి రాక పోవడం వల్లనే అలా జరిగిందని , అక్కడి నుంచి ఎమ్మెల్యే పాలన వ్యవహారాలు నడిపిస్తే తనకు కూడా భవిష్యత్ ఉండదనే సెంటిమెంట్‌తో ఎమ్మెల్యే విజయుడు క్యాంప్ ఆఫీస్ వైపు కూడా తొంగి చూడటం లేదని గులాబీ శిబిరం లో చర్చ సాగుతుంది . అదేమి కాదు , అన్నీ తానై వ్యవహరించి టికెట్ ఇప్పించుకోని గెలిపించుకున్న ఎమ్మెల్సీ చల్లా.. ఎమ్మెల్యే విజయుడు మరో పవర్ పాయింట్‌లా తయారవుతారనే ముందు జాగ్రత్తతో ?తన పర్యవేక్షణ లో కార్యకలాపాలు కొనసాగేలా జాగ్రత్త పడ్డారని మరికొందరు చర్చించుకుంటున్నారు.ఇక ఇదే సమయంలో నియోజకవర్గం లో పాలన వ్యవహారాల్లో అన్ని కీలక నిర్ణయాలకు సంబంధించి ఎమ్మెల్సీ చల్లా గ్రీన్ సిగ్నల్ తరువాతే ఎమ్మెల్యే విజయుడు ఒకే చెప్తారు. త్వరలో వీరు గులాబీ గూటికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎలాంటి రాజకీయ అనుభవం లేని విజయుడు.. భవిష్యత్‌పై భరోసా లేకున్నా చల్లా వెంకట్రామిరెడ్డి నిర్ణయాన్ని కాదన లేకపోతున్నారంట.మొత్తం మీద గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో జనాలతో కళకళలాడిన అలంపూర్ క్యాంప్ ఆఫీస్ , ఇప్పుడు ఆఫీసుకు వచ్చే వారు లేక వెలవెలబోతోంది . లక్షల రూపాయల ప్రజా ధనం తో నిర్మించిన ఆ భవనాన్ని వినియోగంలోకి తేవాలని. భవనానికి ఏదైనా వాస్తు దోషం ఉంటే మరమ్మతులు చేయించుకుని.. ఎమ్మెల్యే నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానికులు కోరుతున్నారు. మరి ఎమ్మెల్యే రిమోట్ తన చేతిలో పెట్టుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి దీనిపై ఎలా రియాక్ట్ అవుతారో? చూడాలి.

# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

రాందాస్ నాయక్‌లతో కలిసి నిర్వహించారు.

దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, తదితర అంశాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఈఈ హౌసింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్, జాతీయ రహదారులు, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,బ్యాటరీ ఆధారిత వాహనాలను అవసరం, అర్హత ఉన్న దివ్యాంగులకు అందించేందుకు కేంద్ర అధికారులను ఫాలో అప్ చేస్తూ క్యాంపు నిర్వహణ కోసం కృషి చేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన బ్యాటరీ ట్రై సైకిళ్లు నివేదిక తయారు చేయాలని అధికారుల కు సూచించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పత్తి పంట అధికంగా పండుతూ జిన్నింగ్ మిల్లులు లేని క్లస్టర్లను గుర్తించాలని, అక్కడ సిసిఐ ద్వారా జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపి అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే ఫిర్యాదు ప్రకారం సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ పై వేరే మండలాలకు చెందిన అధికారులతో విచారణ నిర్వహించి ఆ నివేదికను నేరుగా జిల్లా కలెక్టర్, ఎంపీకి అందజేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడే సిబ్బంది, అధికారులను ఉపేక్షించేది లేదని ఎంపీ తెలిపారు. సత్తుపల్లిలో మంజూరైన ఆసుపత్రులలో సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు కలెక్టర్ ద్వారా నివేదిక సమర్పించాలని ఎంపీ సూచించారు. జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు మరుమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు. అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఇసుకను సొంత అవసరాలకు ప్రజలు వాడుకునేందుకు గల అవకాశాలను పరిశీలించి అనుమతించాలని ఎంపీ అధికారులను కోరారు. యాసంగి నుంచి పంట బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతుల తరఫున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ జిల్లా కలెక్టర్ కు సూచించారు. సమావేశంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో నూతనంగా అవసరం ఉన్న అంగన్వాడి భవనాలు, మరమ్మత్తులకు గురైన భవనాల మొదలగు వివరాలను పార్లమెంట్ సభ్యులకు అందించాలని అన్నారు. సుగమ్య భారత్ అభియాన్ క్రింద దివ్యాంగుల కోసం ప్రజా సంచార ప్రదేశాలలో ప్రభుత్వం కల్పించిన ఇన్ ఫ్రా వివరాలను ఆడిట్ చేయాలని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లాలో 5 మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చిన్నారి కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో పిల్లల హెల్ప్ లైన్, డ్రగ్స్ వినియోగం, బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టామని అన్నారు. జిల్లాలో పండే పంటల ఆధారంగా ఏర్పాటు చేయడానికి అవకాశం గల పరిశ్రమల స్టడీ నిర్వహించామని అన్నారు. ఎథనాల్ ఫ్యాక్టరీ, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, రైస్ మిల్లర్ల క్లస్టర్లు, పౌల్ట్రీ, కారం తయారీ కేంద్రం, మొదలగు పరిశ్రమల ఏర్పాటుకు మన జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ముద్రా రుణాలు, పిఎం ఎఫ్ఎంఈ, ముద్రా రుణాలు మొదలగు అంశాలపై ప్రచారం కల్పిస్తూ, అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని, రుణాలు పొందేందుకు ఏ దరఖాస్తులు సమర్పించాలి, మొదలగు వివరాలను ఆసక్తి గల వారికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అక్రమ బియ్యం తరలింపు నివారణకు తీసుకుంటున్న చర్యలు మరింత ఎన్ ఫోర్స్ మెంట్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం సన్న రకం ధాన్యం 500 రూపాయలు క్వింటాల్ బోనస్ అందిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం బోనస్ లో అవకతవకలను అరికట్టేందుకు ధాన్యం నాణ్యతతో పాటు సన్న రకం ధాన్యం రైతు ఆ గ్రామంలో పండించారని, ఇంత దిగుమతి వచ్చిందని వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా సదరం క్యాంప్ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం లక్షా 50 వేల పైగా వివిధ రకాల పెన్షన్లు అందుతున్నాయని, మరో 15 వేల వరకు పెన్షన్లు జారీ చేయాల్సి ఉంటుందని, ఇందులో డయాలసిస్ పేషెంట్లు కూడా ఉన్నారని, ప్రభుత్వం నుంచి నూతన పెన్షన్ మంజూరు కొరకు ఆదేశాలు వచ్చిన వెంటనే నూతన పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు అనువైన స్థలాలను ఎంపిక చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ఇండ్లు లేని ప్రజలు ఎంతమంది ఉన్నారు, అందులో నిరుపేదలు ఎంతమంది మొదలగు ప్రాథమిక సర్వే నిర్వహించామని కలెక్టర్ వివరించారు. జిల్లాలోలబ్ధిదారులకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్రోచ్ రోడ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నూతన డీఎస్సీతో మన జిల్లాలో 500 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చారని అన్నారు. ఉపాధ్యాయుల కొరత లేనందున పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో కనీస మౌళిక వస్తువులు కల్పించామని అన్నారు. పాఠశాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించడానికి వీలు లేదని , సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని నివేదికను సత్తుపల్లి ఎమ్మెల్యేకు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో లిసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్ల నాణ్యతను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి పాలు, ఆయిల్ దుర్వినియోగం అవుతున్నాయని అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందేంచే సబ్సిడీలు, రుణాలు మొదలగు అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. పిఎంఎఫ్ఎంఈ ద్వారా గిరిజనులను పారిశ్రామికవేత్త తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశం గురించి తెలియజేస్తూ ఆసక్తి గలవారు అంది పుచ్చుకునేలా చూడాలని అన్నారు. మిల్లుల దగ్గర ధాన్యం నాణ్యతపై ఎటువంటి కొర్రిలు జరగకుండా చూడాలని, రైతులకు ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.



సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఖమ్మం జిల్లా కేంద్రానికి రావాల్సి ఉందని, ఇది దివ్యాంగులకు చాలా ఇబ్బందిగా ఉందని, నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో కూడా నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌళిక వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెడ్ మాస్టర్ కు అనుకూలంగా రిపోర్ట్ తయారు చేసి, సస్పెన్షన్ కు గురైన హెడ్మాస్టర్ ను అదే పాఠశాలలో ఎలా పోస్టింగ్ ఇచ్చారని, ఫిర్యాదు చేసిన తన అభిప్రాయం అడగకుండా విచారణ రిపోర్టు ఎలా రూపొందించారని అన్నారు. అదే హెడ్ మాస్టర్ నేడు పిల్లలతో సొంత పనులు చేయిస్తున్నారని, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు అన్నారు.

సత్తుపల్లిలో మంజూరు చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయి మొదలగు వివరాలను ఆరా తీశారు. పనులు పూర్తి చేయడంలో ఆలస్యంచేస్తున్న కాంట్రాక్టర్ కు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎలా అప్పగించారని, సింగల్ టెండర్ ఎలా అనుమతి ఇస్తున్నారని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు దారి మధ్యలో రైల్వే లైన్ దగ్గర ఆర్.ఓ.బి లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు.

సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా బ్రిడ్జి మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అక్కడ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రాధాన్యతగా భావించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

గత 10 సంవత్సరాల కాలంలో పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇసుక తరలింపు అవకాశం కల్పించాలని అన్నారు.

స్టీల్ ప్లాంట్ రైల్వే లైన్, ఖమ్మం ఇల్లందు దారిలో రైల్వే లైన్ ఉందని, ఇక్కడ ఆర్.ఓ.బి. లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు మాత్రమే ఉన్నాయని, నూతన విద్యుత్ స్తంభాలు అవసరమున్న చోట వేయాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు.

ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.